నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 18, మార్చి 2026 పేజీలు:4

## మొయినాబాద్ డ్రగ్స్ పార్టీ కేసులో కీలక మలుపు

2 లో..



# డ్రగ్స్ టెస్ట్‌కు సీఎం రెడీ..
# కేసీఆర్ సిద్ధమా?





- ఆయనను బీఆర్ఎస్ నేతలు టెస్ట్‌కు తీసుకురాగలరా..
- శాసనమండలిలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్

హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 17:

'డ్రగ్స్ టెస్ట్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధం.. ఆయనను నేను తీసుకువస్తాను.. టెస్టుకు కేసీఆర్ సిద్ధమా..? ఆయనను బీఆర్ఎస్ నేతలు టెస్ట్‌కు తీసుకురాగలరా..?' అని టీపీసీసీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం డ్రగ్స్‌కు కేంద్రంగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ముఖ్యమంత్రితోపాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులమంతా డ్రగ్స్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నాం. కేసీఆర్ కూడా డ్రగ్స్ పరీక్షకు రావాలి. మొదట వారిద్దరికి డ్రగ్స్ పరీక్ష చేద్దాం. తర్వాత ప్రజా ప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకోవాలి. గత అసెంబ్లీ ఎన్నికల్లో మేము బీ-ఫాం ఇచ్చిన ప్రతి అభ్యర్థిని డ్రగ్స్ టెస్ట్‌కు తీసుకొస్తాం. మీరు కూడా బీ-ఫారం ఇచ్చిన వారందరిని తీసుకురాగలరా? అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. డ్రగ్స్ రాకెట్‌లో ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.





# ఉమ్మడి జిల్లా పోలీస్ క్రీడాకారుల ప్రతిభ

- రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన జోన్ -VII క్రీడాకారులు
- 40 పథకాలు సాధించిన జోన్ -VII క్రీడాకారులు
- ప్రతిభ చాటిన విజేతలకు డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ తరపున సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 వరకు నిర్వహించిన 4వ, తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2026 క్రీడల్లో జోగులాంబ జోన్-7 పోలీసు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి 40 పథకాలు సాధించారని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని డిఐజి కార్యాలయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడాకారులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం డిఐజి మాట్లాడుతూ పోలీసు విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తాయని ఇవి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు. గెలుపు ఓటములు సహజమని పథకాలు సాధించిన వారు జాతీయ స్థాయిలో రాణించేలా మరింత పట్టుదలతో కృషి మిగతా 2లో..



# మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం

- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్) మార్చ్ 17:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిటియు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సదాశివపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ నేటి సమాజానికి వెలుగు రేఖలు మహిళలు మాత్రమే అన్నారు. ఒక తల్లిగా చెల్లిగా, ఆలీగా, వారు పోషించని పాత్ర ఏనలేనిది అన్నారు. టిజిఓ జిల్లా అధ్యక్షులు వైద్యానాథ్ మాట్లాడుతూ, ''మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, నేడు అంతరిక్షం నుంచి రక్షణ రంగం వరకు అన్నింటా తమ ముద్ర వేస్తున్నారని'' కొనియాడారు. టిటియూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం.మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని కోరారు. టిటియు జిల్లా అధ్యక్షులు పి.ప్రసాద్ మాట్లాడుతూ.. స్త్రీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం పురోగమిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం సదాశివపేట్ మండల విద్యాధికారి ఎన్.శంకర్ మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులకు ఎన్ని సమస్యలున్న విధులపట్ల నిబద్ధతో మిగతా 2లో..





# ఉమ్మడి జిల్లా పోలీస్ క్రీడాకారుల ప్రతిభ

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. పోలీసు శాఖలో విధులు ఎంత కఠినమైనవో అదే సమయంలో క్రీడల్లో కూడా మంచి ప్రతిభ కనబరచడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా 2 బంగారు, 3 వెండి, 5 కాంస్య పతకాలతో మొత్తం 10 పథకాలు నాగర్ కర్నూల్ జిల్లా 2 బంగారు, 1 వెండి పథకాలతో మొత్తం మూడు పథకాలు వనపర్తి జిల్లా 5 బంగారు, 6 వెండి, 4 కాంస్య పతకాలతో మొత్తం 15 పథకాలు జోగులాంబ గద్వాల జిల్లా 4 బంగారు, 3 కాంస్య పథకాలతో మొత్తం 7 పథకాలు నారాయణపేట జిలా 1 బంగారు పతకంతో మొత్తం 1 పథకం అలాగే మిక్స్ డ్ ఈవెంట్స్ లో నాలుగు కాంక్ష పథకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ ఎస్పీ జానకి, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డి, నాగర్ కర్నూల్ ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి, గద్వాల జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు, వనపర్తి డిసీఆర్బి డిఎస్పి బాలాజీ, వనపర్తి సీఐ సుగంధ రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)


పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిటియు రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య, టిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్,జిలా అసోసియేట్ అధ్యక్షులు ఎం.శంకర్, బట్టు నర్సింహా రాజు జిల్లా కార్యదర్శులు రాములు టిటియు సదాశివపేట మండల అధ్యక్షులు జగన్మోహన్, ప్రధానకార్యదర్శి జగదీశ్వర్, మహిళా కార్యదర్శులు సౌజన్య, ప్రధానోపాధ్యాయులు జయసుధ, ఝూన్సీ, ఉపాధ్యాయులు జయశ్రీ, వినోద, లలితంబికా, ఇందిరా దేవి, లత, రజిని, సభ్యులకు బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ పార్టీ కేసులో కీలక మలుపు

- ఫాంహౌస్ డ్రగ్స్ కేసుపై సిట్
- సుధీర్‌బాబు నేతృత్వంలో 9 మందితో ఏర్పాటు
- ఫాంహౌస్ సమావేశం అజెండా ఏమిటి?
- పోలీసులపై కాల్పులు జరపాల్సిన అవసరమేమొచ్చింది?
- ఎవరినైనా తప్పించే ప్రయత్నాలు జరిగాయా?
- 3 నెలల్లో దర్యాప్తు పూర్తికి డీజీపీ ఆదేశం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 17:

డ్రగ్స్ పార్టీ వెనుక దుబాయి పంచాయితీ పేరిట 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనం రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనాలు సృష్టించింది. పలువురు పెద్దల బినామీ కేదార్ దుబాయిలో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, ఆ సమయంలో అక్కడ ఉన్నారని ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కొందరు పెద్దల కోసం మొయినాబాద్‌లోని తన ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ ఏర్పాటు చేసిన వైనంపై ఆంధ్రజ్యోతి సంచలన



కథనాన్ని ప్రచురించింది. దీంతో, ఈ దుబాయి కోణం సహా కేసు మూలాలు వెలికి తీయడానికి ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేసు దర్యాప్తును మూడు నెలల్లో పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలని డీజీపీ ఆదేశించారు. ఈ నేరం జరగడానికి దారి తీసిన పరిస్థితులు, డ్రగ్స్ పార్టీ మూలాలు, ఎవరెవరికి ఇందులో సంబంధాలున్నాయి? డ్రగ్స్ పార్టీకి వచ్చిన వారెవరైనా పోలీసుల రాకను గమనించి పారిపోయారా? పోలీసులను బెదిరించడానికి కాల్పులు జరపాల్సిన అవసరం ఏమిటి? కాల్పులు ఆపవద్దు ఏదైనా నేను చూసుకుంటానని పెద్దగా అరిచిందెవరు? రోహిత్‌రెడ్డికి ఆ పార్టీకి హజరైన ఇతర వ్యాపారులకు ఉన్న సంబంధాలేంటి? అనే అంశాలపై సిట్ అధికారులు ఆరా తీయనున్నారు. డ్రగ్స్ పార్టీని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసినపుడు ఎవరెవర్ని ఆహ్వానించారు? అనే విషయమై తెల్చుకోవడానికి అక్కడికి వచ్చిన వారి ఫోన్ చాట్‌లను సిట్ బృందం పరిశీలించనుంది. తుపాకీ కాల్పుల ద్వారా పోలీసులను కొద్ది నిమిషాలు నిలువరించిన క్రమంలో కొందరు పెద్దలు అక్కడి నుంచి పారిపోయారని సోషల్‌మీడియాలో పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. దీనిపైనా సిట్ అధికారులు దృష్టి సారించనున్నారు. న్యూఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అమిత్ శర్మ, పబ్స్ యజమాని అర్జున్‌రెడ్డి, డ్రగ్స్ తీసుకుని వచ్చిన బెంగళూరు న్యాయవాది కౌశిక్ రవిలతో రోహిత్‌రెడ్డికి, ఏపీకి చెందిన ఎంపీ మహేశ్‌కు ఉన్న సంబంధాలను సిట్ అధికారులు పరిశీలించనున్నారు. సిట్‌లో చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, గ్రేహౌండ్స్ గ్రూపు కమాండర్ రవీందర్‌రెడ్డి, షాద్‌నగర్ డీసీపీ శిరీష, ఈగల్ టీం డీఎస్పీలు బుచ్చయ్య, హరీశ్‌చంద్రారెడ్డి, మొయినాబాద్ ఎస్‌హెచ్‌ఓ మల్లికార్జునరెడ్డి, మోకిలా ఎస్సై కోటేశ్వరరావు, శంషాబాద్ ఎస్‌వో సాదత్ అలీలు ఉన్నారు.

# జగ్గారెడ్డిని టీపీసీసీ చీఫ్ చేయాలి

- తద్వారా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వంద సీట్లు
- జగ్గారెడ్డి మాస్‌లీడర్..
- ఎప్పుడూ జనంలో ఉంటారు
- చిట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 17:

టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించాలని మంత్రి కోమటిరెడ్డి ఆకాంక్షించారు. జగ్గారెడ్డి ఎప్పుడూ జనంలో ఉండే మాస్ లీడర్ అని, మరో పీజేఆర్ అని వ్యాఖ్యానించారు. ఎవరు ఆపదలో ఉన్నా వెంటనే ఆదుకునే మనస్తత్వం జగ్గారెడ్డిదని గుర్తు చేశారు. అలాంటి మాస్ లీడర్‌ను టీపీసీసీ చీఫ్‌గా నియమిస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు కచ్చితంగా వస్తాయని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ లాబీలో మంగళవారం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన ఆయన.. ఈ మేరకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సైతం స్పందించారు. పార్టీలో జగ్గారెడ్డి సీనియరేనని, టీపీసీసీ చీఫ్‌గా ఎవరిని నియమించాలనేదీ అధిష్ఠానం చేతిలో ఉంటుందని, తన చేతిలో ఉండదని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక సహించం

## యువతకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 17



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక సహించం లేదు, యువతకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని వీ=హా కీ వినతి పత్రం అందజేసిన బీజేపీ తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్. మంగళవారం డివిజన్ లోని విలేకరుల సమావేశంలో అర్బన్ బీజేపీ మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని, అలాగే వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్సషన్లు వెంటనే చెల్లించాలని, స్థానికంగా నిర్లక్ష్యానికి గురైన 100 పడకల హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మొన్నటి వరకు మున్సిపాలిటీ ఎన్నికలలో హామీల వర్షం కురిపించి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను స్థానికంగా చేస్తానని ఇచ్చిన హామీలను స్థానిక మున్సిపాలిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన గోపాల గిరి రోడ్డుకు ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు అందించాలని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని కూడా డిమాండ్ చేయడం జరిగింది. పేరుకపోయిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని. తొర్రూరు తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన బీజేపీ శ్రేణులు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్ రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రచ్చ కుమార్ జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు మంగళపల్లి యాకన్న చల్వాయి సత్యనారాయణ అర్బన్ ప్రధాన కార్యదర్శిలు పప్పు శెట్టి సంతోష్ కుమార్ నడిగడ్డ సందీప్ తూర్పాటి సాయి ముఖేష్ జలగం రవి గుండా సురేష్ మూల శేఖర్ నర్కుటి చలపతి రాజ్ గట్ల భరత్ ధరావత్ తేజస్ నాయక్ దీజేవీ నాయకులు కాగు నవీన్ నూకల నవీన్ తూర్పాటి మోహిత్ వినుకొండ అనిల్ తూర్పాటి సాకేత్ రవి నాయక్ తాటిశెట్టి నవీన్ జాటోత్ నరేందర్ నరేష్ వినయ్ పాల్గొన్నారు.

# యువత చేతుల్లో దేశ భవిత





## -యువ భారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 17

యువతతోనే దేశ భవిష్యత్తు సాధ్యమని యువ భారత్ సంస్థ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. యువ భారత్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెలికట్టలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం చేపట్టారు. ఎస్సై జి. ఉపేందర్, వెలికట్ట, నాంచారిమడూరు, ఈదులకుంట తండా, భోజ్యతండా, టీక్యా తండాల సర్పంచులు బందు శ్రీనివాస్, బంగారు రమేష్, బానోతు రజిని, మాలోతు మౌనిక, జాటోతు భోజులతో కలిసి యువతకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. అన్వేష్ మాట్లాడుతూ... యువత తమలోని శక్తియుక్తులను వెలికితీసి, కాలానికి తగిన నైపుణ్యాలను పుణికిపుచ్చుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చున్నారు. మానవ వనరుల ఆధారిత ఆర్థిక వ్యవస్థకు యువత పునాది వంటిదన్నారు. విజ్ఞానమే కేంద్రంగా ఇరవై ఒకటవ శతాబ్దంలో ప్రపంచ దేశాలు అగ్రగామిగా ఎదగడానికి ముందుకెళ్తున్న తరుణంలో యువత కీలకం కానున్నదన్నారు.




# పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి భర్త ఆకస్మిక మృతి

## -కాంటినెంటల్ ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి భర్త పాండేశ్వర రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఆకస్మిక మృతి చెందారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డికి సమాచారం ఇచ్చిన వెంటనే హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని పాండేశ్వర రెడ్డి భౌతిక కాయానికి పుష్పగుచ్చం వేసి నివాళు లర్పించారు. ఆ తర్వాత పాండేశ్వర రెడ్డి కుమారుడు యుగంధర్ రెడ్డికి ధైర్యం చెప్పి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం పార్థివ దేహాన్ని ఆసుపత్రికి చెందిన అంబులెన్స్ లో ఎక్కించి సాగనంపారు. పరామర్శించిన వారిలో ఖిల్లా గణపురం మండలానికి చెందిన సాయి చరణ్ రెడ్డి, పెబ్బేరు మండల నాయకులు రంగాపురం రామచంద్రారెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ భర్త తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# సహస్రను అభినందించిన కౌన్సిలర్ మాణెమ్మ

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 17



సదాశివపేట భైంసా లో నిర్వహించిన కేలో ఇండియా లో గోల్డ్ మెడల్ సాధించిన నందిగారి సహస్ర ను వారి తల్లి దండ్రులు సంతోష్ మంజుల ను మంగళవారం సదాశివపేట 6వ వార్డు కౌన్సిలర్ మాణెమ్మ, బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ లు శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం కౌన్సిలర్ నాగుల మానెమ్మ మాట్లాడుతూ సహస్ర భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే వీరశైవ సంఘం ఆధ్వర్యంలో సహస్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ స్వామి, ప్రధాన కార్యదర్శి కె నురేందర్, ఉపాధ్యక్షులు ఎ= మధు, గాండ్ల కృష్ణ, సంగిశెట్టి, రమేష్, బసవరాజ్, విజయ్ కుమార్, స్వరూప, వీరమని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండాపూర్ మండల్ కాంగ్రెస్ ఇఫ్తార్ విందు



## పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 17**

కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో మల్కాపూర్ గ్రామంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో మైనారిటీ సోదరులు పాల్గొని ప్రార్థనలు చేసారు. టీజీఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సహనానికి పవిత్రతకి చిహ్నామని,ఇఫ్తార్ విందులు ప్రజలందరి మధ్య ప్రేమ సౌభ్రాతృతవాలు పెంచుతాయని చెప్పారు. మల్కాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీ మామిడిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామ ముస్లిం ప్రజలందరికి ముందస్తు రంజాన్ శుభకాంక్షలు తెలియజాశారు. గ్రామ ఉప సర్పంచ్ శ్రీ ప్రవీణ్ జోగన్నగారి మాట్లాడుతూ ఈ రంజాన్ మాసములోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని. పవిత్రముగా ఉండడం,సత్య నిష్ఠ తో ఉండడం రంజాన్ ఉపవాసాల సందేశమని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాని నిర్వహించే అవకాశం నా మిత్రుడు సర్పంచ్ కు నాకు రావడం మా అదృష్టమని తెలియజేశారు.

ఈ కార్యక్రమములో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ ప్రభు గారు, కాంగ్రెస్ నాయకులు నరసింహా రెడ్డి ,శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మోహన్, ఆంజ నేయులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రశాంత్ గౌడ్, అశోక్, రత్నం, కిషన్, సతీష్ మల్కాపూర్ గ్రామ వార్డుమెంబర్లు అజ్గర్, లక్ష్మణ్, ఫహీం, అనంతయ్య, నారాయణ, దశరథ్, వెంకట్, రత్నం, సందీప్, నరేష్, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 17**



మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఎంజెపి బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో భాగంగా 6వ రోజు సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (హన్మకొండ) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషన్ రావు,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరి ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, కళాశాల హెల్త్ సూపర్వైజర్ బి. విక్టోరియా, అధ్యాపకులు,వలంటీర్లు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య స్వర్గీకృతులైనారు



**నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 17**

స్వాతంత్ర సమరయోధుడు మునిపల్లి రామ చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలి- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్. స్వాతంత్ర సమరయోధులు మునిపల్లి రామచంద్రయ్య లాంటి పోరాట యోధులు పుట్టుక రావాలి, స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలి- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో స్వాతంత్ర సమరయోధుడు మునపల్లి రామచంద్రయ్య గారు తేది:16-03-2026 రోజున స్వర్గీకృతులైనారు, ఈరోజు స్వతంత్రసమరయోధుడుమునిపల్లి రామచంద్రయ్య స్వగృహం వద్ద వారి యొక్క మృతదేహాన్నికి జాతీయ జెండాతో , పూలమా లలతో నివాళులు అర్పించిన సదాశివపేట పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్ర కోసం అహర్నిశలు పోరాడినటువంటి స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య లాంటి యోధులు పుట్టుక రావాలని, వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు, అదేవిధంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు, ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడం కోసం ఎల్లప్పుడూ స్వాతంత్ర సమరయోధుల బాటలో నడుస్తామని తెలియజేశారు. స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సిహెచ్ ఈశ్వర్ గౌడ్, శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్, ఎర్ర సూర్య గౌడ్, హనుమంతు, శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.



# మామిళ్ల ఆనంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 17**

సదాశివపేట పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన నివాసంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన మామిళ్ల ఆనంద్ (నందు) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిళ్ల ఆనంద్‌ను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, మామిళ్ల ఆనంద్ సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయనకు భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పి.ఎం.ఆర్ యువసేన సభ్యులు మొయిజ్, జబ్బార్, మనోజ్, తాలెల్మ రాము, రాగం అనిల్, మనోజ్, అఖిల్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.